---

బావాబావా పన్నీరు బావకు మరదలు  బంగారు

బాజాలు మోగందె బాకాలు ఊదందే ఎందుకు కంగారు || బావాబావా ||

చిలిపి చేష్టలతో వలపెకోరునట ముద్దూతీర్చమని సద్దుచేయునట   ||2||

మరులుకొనే బాల తను మనసుపడే వేళ ||2|| ఉలికిపడి  ఉనికిచెడి ఉక్కిరి బిక్కిరి అవుతాడంట

ఓ....బావా బావా మరదలా

బావా బావా పన్నీరు బావకు మరదలు బంగారు పరుగులుతీసే ఉరకలు  వేసే బావను ఆపేరు

సుందరాంగుడట గ్రంధసాంగుడట ఏడు మల్లియల ఎత్తు తూగునట   ||2||

కలికికొనగోట ఆ చెంప ఇలా మీట    ||2|| అబలవలె అదిరిపడి లబోదిబో  అంటాడంట

ఓ బావా.. మరదలా

బావా బావా పన్నీరు  బావకు మరదలు బంగారు వలపులలోనా జలకములాడ బావను తిప్పేరు ||2||

బావాబావా పన్నీరు బావకు  మరదలు  బంగారు వలపులలోన  జలకములాడ  బావను  ముంచేరు

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy